# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.

దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.

ప్రిన్సిపాల్ మేకల రమేష్.





భూపాలపల్లి ,నవంబర్26(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల /కళాశాలలో ప్రిన్సిపాల్, మేకల రమేష్ సమక్షంలో రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశిస్తూ మన దేశానికి రాజ్యాంగం అందించిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, విద్యాశాలి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజల కోసం ప్రజల ఆశయాల కోసం ప్రజల ఉన్నతి కోసం ప్రజల హక్కుల కోసం తమ జీవితాన్ని అంకితం చేసిన గొప్ప త్యాగశీలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

భారత వ్యవస్థ పటిష్టమైనదిగా ఉందంటే ప్రజల హక్కులు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం ఈరోజు నిలబడుతుంది అంటే దేశ రక్షణ ఒక కవచం లాగా నడుస్తుందంటే ప్రజల హక్కులకు ఏమాత్రం భంగం కలిగిన తత్వ రమే న్యాయస్థానాలు గెలిచి న్యాయం జరుగుతుందంటే లోక రక్షణకు రాజ్యాంగం అనే ఆయుధాన్ని మన చేతిలో పెట్టి నేనున్నాను అనేటువంటి ధైర్యాన్ని ఇచ్చిన ధీరశాలి అంబేద్కర్ అని కొనియాడారు తదనంతరం విద్యార్థిని విద్యార్థులకు రాజ్యాంగం పట్ల వ్యాసరచన పోటీలు నిర్వహించారు అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి టెంకాయలు కొట్టి పూలమాలవేసి ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకున్నారు

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నీలం రవీందర్, ధనలక్ష్మి, వాసాల వెంకటేశ్వర్లు, వాణి, సమీరా, రాజు, ఆయేషా, జోష్ణ, శ్రీలత, రామస్వామి, వేల్పుల భాస్కర్, రాజు, రాజేంద్రప్రసాద్, శ్రీకాంత్, చెబిరుద్దీన్, ప్రసన్న, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజా పాలన విజయోత్సవాలలో రోడ్డు పనుల ప్రారంభం



తుంగతుర్తి/ శాలిగౌరారం , నవంబర్ 26 (వుదయం ప్రతినిధి): ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మంగళవారం రోజు మండల పరిధిలోని అడ్లూరు గ్రామంలో ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అభివృద్ధి అధికారి గార్లపాటి విజయలక్ష్మి హాజరై ఫార్మేషన్ ఆఫ్ గ్రావెల్ (మట్టి రోడ్డు) పనిని ప్రారంభించారు. అనంతరం ఉపాధి హామీలో అత్యధిక పని దినాలు చేసిన వాచర్స్ నిమ్మల రాములు , భద్దం మల్లారెడ్డి, బొడ మరియమ్మతో పాటు గ్రామపంచాయతీ సిబ్బందిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీడీవో జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ.. రాజ్యాంగ దినోత్సవం రోజు ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని, పరిసరాల పరిశుభ్రత విషయంలో ఎవరైతే ఇంటితో పాటు ఇంటి చుట్టుప్రక్కల కూడ శుభ్రంగా ఉంచుతారో ఆకుటుంబాన్ని నూతన సంవత్సరంలో సన్మానించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పద్మ , ఏపీఓ జంగమ్మ , ఈసీ వెంకటాచారి , టెక్నికల్ అసిస్టెంట్ విక్రమ్ , పంచాయతీ కార్యదర్శి నరేందర్ , ఫీల్డ్ అసిస్టెంట్ సుజాత , ఏఎన్ఎం సుమతి , సునీత, అంగన్వాడి టీచర్ జ్యోతి , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాజపేటలో ఆర్డీవో కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీలు



. యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 26 వుదయం ప్రతినిధి : రాజాపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను, గురుకుల పాఠశాలలోని ఇంటింటి సర్వేను మంగళవారం ఆర్డీవో కృష్ణారెడ్డి బృందం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన స్వయంగా భుజించి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం నిర్వహణ సాగుతున్న విషయాన్ని పిల్లల ద్వారా రిజిస్టర్లు తనిఖీ చేసి కనుక్కున్నారు. విద్యాబోధన పాఠశాల నిర్వహణ ఆయన విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకొని సంతోషం వ్యక్తం చేసి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. గురుకుల పాఠశాలలోని ఇంటింటి సర్వేను ఆయన తనిఖీ చేశారు. ఆర్డిఓ వెంట తహసీల్దార్ దామోదర్ ఇతర అధికారులు ఉన్నారు.

# రాజపేటలో ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు, పల్లకి సేవ.....





యాదాద్రి భువనగిరి/ రాజాపేట నవంబర్ 26 వుదయం ప్రతినిధి : రాజాపేట మండల కేంద్రంలోని అతి పురాతన మహిమాన్విత సకల దేవత నిలయమైన శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో కార్తీకమాసం ఏకాదశి చివరి మంగళవారం పురస్కరించుకొని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు నిర్వహించారు. ఆలయ శాశ్వత అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీ స్వామివారి వ్రత పూజల్లో పాల్గొన్న దంపతులకు ఆలయ పక్షాన పూర్తిగా ఉచితంగా పూజా సామాగ్రి అందజేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించగా రఘునాథపురం గ్రామం చెందిన అర్చక స్వాములు శేఖర శర్మ పంతులు వ్రత పూజలను ఆరంభించారు.

వచ్చిన భక్తులకు ఆశీర్వచనం చేశారు. శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. నాళ్ళ శేఖర్, మా శెట్టి శ్రీనివాసులు, ఇమ్మడి శ్రీనివాసులు, బెజుగం శ్రీనివాసులు, బెజుగం చంద్రశేఖర్, గంగిశెట్టి శివశంకర్, పెంట సత్యనారాయణ, భరత్, బిజ్జాల నర్సింలు దంపతులు పూజల్లో పాల్గొన్నారు. నమిల కేదారి నరసమ్మ దంపతులు నరేష్, నిఖిత దంపతులు కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పక్షాన నమిల కేదారి నరసమ్మ దంపతులకు సత్కారం చేసి కృతజ్ఞతలు చెప్పారు. శ్రీ సత్యదేవుని పల్లకి సేవ ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ స్వామివారి నామస్మరణతో గ్రామమంతా మార్మోగింది. కార్యక్రమంలో పాల్గొన్న భక్తజనులు ఆలయ నిర్వాహకులకు కృతజ్ఞతలు చెప్పారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజుగం, రాజేశ్వర్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, బల్ల దామోదర్, నంగునూరు రాజేశ్వర్, మాజీ ఎంపీపీ ఊట్కూరు మాధవి రాములు గౌడ్, పబ్బోజు రాధమ్మ, పెద్ది సంతోష్ మార్త జగదీశ్వర్, బుడమ సత్యనారాయణ చెట్లపల్లి శ్రీధర్ తదితరులు ఉన్నారు

# అవగాహన సదస్సు నిర్వహించిన ధర్మసాగర్ పోలీస్ సిబ్బంది




ధర్మసాగర్ వుదయం ప్రతినిధి2024 మంగళవారం 26ఈరోజు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ గ్రామంలో గల చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ నందు విద్యార్థులతో ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్సై ధర్మసాగర్ , సైబర్ క్రైమ్స్ అవగాహన,

మహిళా భద్రత, 100 డయల్ గురించి మరియు గంజాయి లాంటి మత్తుమందుల గురించి అవగాహన సదస్సు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించడం అయినది. ఇట్టి కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సలీం, వెంకటేష్ పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆక్స్ఫర్డ్ పాఠశాల విద్యార్థుల మానవహారం





చిట్యాల నవంబర్ 26(వుదయం ప్రతినిధి) 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాల విద్యార్థులు పట్టణంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. 200 మీటర్ల పొడవు ఉన్న జాతీయ జెండాతో పట్టణంలోని పలు వీధులలో ర్యాలీ నిర్వహించారు. కనకదుర్గ సెంటర్లో మానవహారాన్ని ఏర్పాటు చేశారు. భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా తెలియజేశారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. దేశ ఔన్నత్యాన్ని, మత సామరస్యాన్ని చాటే విధంగా విద్యార్థులు భారత మాత, హిందూ, ముస్లిం, క్రైస్తవ, బౌద్ధ మత వేషాదారణలను గావించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ పెద్ది నరేందర్ ఉపాధ్యాయులు నమ్ముల ఆనంద్ కుమార్, పెద్ది పద్మ, షేక్ షమీం, ఎం ధనలక్ష్మి, ఎస్ జ్యోతి, పి స్వాతి, పి రమాదేవి, ఎం మాధవి, జుబేదా, కే మౌనిక, సిహెచ్ ప్రసన్న, ఎస్ కీర్తి, బి స్వప్న, జి శ్రీనివాస్, ఆసియా తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయండి



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 26(వుదయం ప్రతినిధి)హలో మాల చలో హైదరాబాద్ మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సంఘం మహాదేవపూర్ మండల కో కన్వీనర్ రేవెల్లి రాజశేఖర్ పిలుపునిచ్చారు మంగళవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో మాలల సింహ గర్జన సభ గోడ పత్రికను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కు వ్యతిరేకంగా మాల కుల సంఘం ప్రజలు పోరాటం నిర్వహిస్తున్నారని దానిలో భాగంగా డిసెంబర్ 1వ తేదీన హైదరాబాద్ లోని సికింద్రాబాద్ లో పేరెడ్ గ్రౌండ్స్ లో మాలల సింహ గర్జన సభ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మాలల కుల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఎస్సీ వర్గీకరణ అమలు కాకుండా నిరంతరం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు తెలపడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాల కుల సంఘం నాయకులతోపాటు ప్రజలు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం నకరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడుగా చీమల శ్రీనివాస్



చిట్యాల నవంబర్ 26(వుదయం ప్రతినిధి)బీ బీసీ సంక్షేమ సంఘం నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా చీమల శ్రీనివాసును నియమిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణ తెలిపారు. సోమవారం నాడు రవీంద్ర భారతిలో జరిగిన సమరభేరి సమావేశానికి విచ్చేసిన ఆర్ కృష్ణయ్య శ్రీనివాస్ కు నియామక పత్రాన్ని శ్రీనివాసు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేశం,జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి,లాల్ కృష్ణ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ,నల్గొండ జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ,అలివేణి యాదవ్,అరూరి లక్ష్మీనారాయణ, ఎడ్ల మహాలింగం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో లక్ష దీపోత్సావములు.



నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 26. నర్సంపేట సోమవారం మంగళవారం కార్తీక మాసం పూరష్కరించుకొని శ్రీ భూనిలా సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం నర్సంపేట దేవాలయంలో సోమవారం రోజున సాయంత్రం 6:30 నుండి కార్తీక మాస దశమి సందర్భంగా స్వామివారికి దీపాలంకరణ కార్యక్రమం కనులవిందుగా భక్త మహిళా మణులమధ్య ఘనంగా జరిగినది, ఆలయ చైర్మన్ ఎర్ర జగన్ మోహన్ రెడ్డి కమిటీ సభ్యులు వె%శీ%శెట్టి శ్రీనివాస్ దుబ్బ రమేష్ రామగొనిసుధాకర్ భక్తులు దాసరి శిరీష లక్ష్మి పద్మ స్రవంతి సావిత్రమ్మ సుకన్య శారద శ్రీవిద్య లక్ష దీపాలంకరణ శంఖ చక్రాలు, పట్టేవర్ధనలు పూలతొ కార్తీక దీపాలు ప్రమిదలతో భక్తి శ్రద్ధలతో కనులవిందుగా అలంకరించారు, అర్చకులు ముదుంబై రామానుజాచార్యులు మాట్లాడుతూ దీపేన హరతే పాపం ఇంటిల్లి పాది దేవుడి ముందు దీప హారతి వెలిగిస్తే సర్వ పాపము హరిస్తుంది అని దీపం విశిష్టత కార్తీక మాసంలో ఆలయ దర్శనం దీపధానం వల్ల కుటుంబం సౌక్య%శీ%గా ఉంటుందని భక్తులనుద్దేశించి చెప్పారు, కార్యక్రమంలో అర్చకులు శ్రీకర్ భక్తులకు తీర్థ ప్రసాధ వితరణ చేసినారు.

# కట్టు కాలువ మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట నవంబర్ 26 (వుదయం ప్రతినిధి):మండల పరిధిలోని బండవుతాపురం గ్రామ సమీపంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కట్టు కాలువ మరమ్మతులు రెండు దఫాలుగా సుమారు 16లక్షల రూపాయల నిధులతో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సేవలను స్మరించుకుంటూప్రతిజ్ఞచేయడంజరిగింది. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అభి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, తాజా మాజీ సర్పంచ్ మారుపట్ల అరుణ సాయికుమార్ , పోశాల వెంకన్న,మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# కోటగుళ్ళకు వైద్యుల బృందం పూజా సామాగ్రి వితరణ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 26(వుదయం ప్రతినిధి) కార్తీక మాస ఉత్సవాలను పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వైద్యుల బృందం, నర్సింగ్ సూపరిండెంట్లు, హెడ్ సిస్టర్ల ఆధ్వర్యంలో శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు రూ.30 వేల తో ధూపం, దీపం, సాంబ్రాణి పూజ సామాగ్రిని మంగళవారం అందజేశారు. పూజా సామాగ్రి అందజేసిన వారిలో డాక్టర్ తులసి-రాంప్రసాద్ రెడ్డి ,డాక్టర్ సుప్రియ,డాక్టర్ ప్రణీత్,డాక్టర్ రమ్య ప్రియా నర్సింగ్ సూపరిండెంట్ జయలక్ష్మి- శ్రీనివాస్ స్వర్ణలత- రవీందర్,హెడ్ సిస్టర్ రాణి జ్యోతి వెంకట నారాయణ,ఉమామహేశ్వరి- ధర్మ శివ సూర్యనారాయణ,వ్యాంసాని రూపశ్రీ-రాజు దంపతులు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పూజా సామాగ్రిని ఆలయానికి అందజేశారు ఆలయ కమిటీ సభ్యులు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మంథని ఎస్సీ బాలికల వసతి గృహం ఔట్సోర్సింగ్ వర్కర్ మల్లమ్మ ను విధుల నుండి తొలగించాలి

**యు.ఎస్.ఎఫ్.ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రామగల్ల సురేష్**

పెద్దపల్లి జిల్లా: నవంబర్ ,26 (వుదయం) ప్రతినిధి

మంథని మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ వర్కర్ మల్లమ్మ పదో తరగతి అమ్మాయి కి మాయమాటలు చెప్పి నగ్నంగా పూజలు చేస్తే డబ్బులు వస్తాయని చెప్పి స్కూలు నుంచి వెళ్లి తన రూముకు నేరుగా తీసుకొని వెళ్లి మరొక వ్యక్తిని పిలిపించు వీడియో కాల్ మాట్లాడించి అమ్మాయిని భయభ్రాంతులకు గురి చేయడం చేసింది. ఈ విషయంపై తల్లిదండ్రులు విషయం తెలుసుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు .దీనిపై వెంటనే జిల్లా ఉన్నత అధికారులు స్పందించి మల్లమ్మ అనే ఔట్ వర్కర్ ను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

## సామాజికంగాతగినంత ప్రాధాన్యత ఇవ్వాలి

శాయంపేట:26 (వుదయం ప్రతినిధి )



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరుకాపు కార్పొరేషన్ ప్రవేశపెట్టి ఆరు నెలలు గడుస్తున్న బడ్జెట్ విషయంలో, కార్పొరేషన్ విధివిధానాల విషయం లో ఒక్క అడుగు ముందుకు వేయకపోవడం చాలా బాధాకరమైన విషయమని మున్నూరుకాపు యూత్ మండల అధ్యక్షుడు శ్రీరాముల అనిల్ అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మా సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు

## నర్సరీని ప్రారంభించిన ఎంపీడీవో



గద్వాల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి)ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా ధరూర్ మండలం పారుచర్ల గ్రామపంచాయతీ లోని నర్సరీని మంగళవారం ఎంపీడీవో మంజుల. పూజ కార్యక్రమాలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె నర్సరీని పరిశీలించి నర్సరీలో విత్తనాలు మొలక శాతం చాలా మంచిగా రావాలి పలు రకాల సూచనలు తగు జాగ్రత్తలు రైతు పద్మమ్మకు సూచించారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో వంద రోజులు పని పూర్తిచేసిన కూలీని ఘనంగా శాలువాతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శరత్, గ్రామపంచాయతీ సెక్రటరీ మస్తాన్, టి ఏ రవి, ఉపాధి హామీ కూలీలు, తదితరులు ఉన్నారు.

## సబ్బితం సీతారాంజనేయ స్వామి ఆలయంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పెద్దపల్లి జిల్లా, నవంబర్ 26 (వుదయం ప్రతినిధి):పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామంలోని సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో అభివృద్ధి పనులకు ?50 లక్షల నిధులతో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు పాల్గొన్నారు.ముందుగా రాఘవపూర్ వద్ద కాంగ్రెస్ నేతలు మంత్రికి స్వాగతం పలికారు. అక్కడి నుండి సబ్బితం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి, ఎమ్మెల్యేకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఆలయ అభివృద్ధి కోసం సి.జి.యఫ్ నిధుల ద్వారా పనులు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్, పలు గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరకాల లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.



పరకాల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి): భారత దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాత్రత్వాలను అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యంగం నవంబర్ 26 1949 వ సంవత్సరంలో ఆమోదించబడిన సందర్భంగా దేశ ప్రజలందరికి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మంగళవారం ఉదయం 9:00 గంటలకు పరకాల మునిసిపల్ పరిధిలోని ఒకటో వార్డు సి ఎస్ ఐ ఏరియాలో డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన స్థానిక కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్. మడికొండ శ్రీను, బండారి సుగుణాకర్,
అడ్వకేట్. బొచ్చు జయాకర్ జాన్సన్, బొచ్చు జితేందర్, మంద సురేష్, మడికొండ మహేష్, జీడీ వంశీ, ఒంటెరు కిషోర్, ఎండీ. అజీమ్, అమర్, గుర్రం ప్రవీణ్, ఇనుగాల రాజేష్, ఒంటెరు ఆనందరావు, ఒంటెరు సమ్మయ్య, మడికొండ రవి, సంగి సంపత్, ఒంటెరు రాజేష్, సంగి పరమేష్, ఒంటెరు సాంబయ్య, వార్డు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవన నిర్మాణాలకు నిధులు మంజూరు మంత్రి శ్రీధర్ బాబు



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 26(వుదయం ప్రతినిధి) మంథని నియోజకవర్గంలో నూతన భవన నిర్మాణాల కోసం 3 కోట్ల 10 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు క్యాంపు కార్యాలయం నుండి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మంథని నియోజకవర్గం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 5 మండలాలకు గాను 12 అంగన్వాడి కేంద్రాలు మరియు 8 గ్రామపంచాయతీ నూతన భవనాలకు 3 కోట్ల 10 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు కాటారం, మహాముత్తారం, మహాదేవపూర్, మల్హర్ రావు, పలిమెల మండలాల్లో 12 అంగన్వాడి కేంద్రాలను మరియు 8 గ్రామపంచాయతీ నూతన భవనాలను గుర్తించి మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ కు భవనాలను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు కాటారం మండలంలోని,చిద్నేపల్లి, లక్ష్మీపూర్,దామెర కుంట, దేవరా%శీ%పల్లి,రేగుల గూడెం, గుండ్రాత్ పల్లి నూతన అంగన్వాడి భవనాలు మంజూరు చేసినట్లు కాటారం మండలంలోని శంకరంపల్లి ధర్మసాగర్, రేగుల గూడెం,అంకుసాపూర్, గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలు మంజూరు చేసినట్లు మహాముత్తారం మండలంలోని గండి కామారం-2, పోలారం, శ్రీపాద కాలనీ,కొర్లకుంట, గ్రామాలలో నూతన అంగన్వాడి భవనాలు మంజూరు చేసినట్లు మహాదేవపూర్ మండలంలోని సూరారం -1,బెగ్లూర్-1,బ్రాహ్మణపల్లి-2, గ్రామాలలో నూతన అంగన్వాడి భవనాలు మంజూరు చేసినట్లు మహాదేవపూర్ మండలంలోని బెగ్లూర్, సూరారం, గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలు మంజురు చేసినట్లు మల్హర్ రావు మండలంలోని పెద్ద తుండ్ల -1,రుద్రారం -1గ్రామాలలో నూతన అంగన్వాడి భవనాలు మంజూరు చేసినట్లు మల్హర్ రావు మండలంలోని రుద్రారం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాలుమంజూరు చేసినట్లు పలిమెల మండలంలోని దమ్మూరు గ్రామంలో నూతన గ్రామపంచాయతీ మంజూరు చేసినట్లు పేర్కొన్నారు అంగన్వాడి కేంద్రాల భవనాలకు, గ్రామపంచాయతీ భవనాలు మంజూరు చేయడంతో ప్రజలు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలిపారు

# సదాశివపేట పెద్దమఠంలో వీరశైవుల మహేశ్వరుల శివదీక్ష

సంగారెడ్డి జిల్లా, సదాశివపేట టౌన్ ,నవంబర్26(వుదయం ప్రతినిధి): శ్రీమన్ నిరంజన ప్రణవ స్వరూపులు జగద్గురు రూపాక్షానంద మహాస్వామి వారి 52వ వార్షిక పుణ్యస్మరణోత్సవ సందర్భంగా సదాశివపేట సంస్థాన పెద్దమట్టం నందు శ్రీ మ.నీ.ప్ర. డాక్టర్ శాంత లింగ మహాస్వముల వారు దుధిని ఆలంపల్లి మఠం గారి సమక్షమునందున వీరశైవ భక్త మహేశ్వరులకు శివదీక్ష అయ్యాచార లింగాచార కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించబడినది. ముందుగా శత స్థల ధ్వజారోహణ కార్యక్రమం, పూజ గురువులకు మహాన్యాస పూర్వకముగా రుద్రాభిషేకం సహస్ర బిల్వార్చన మంత్రపుష్పం నైవేద్యం మహా మంగళ హారతి కార్యక్రమం మొదలగునవి నిర్వహించబడినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ష.బ్ర. శ్రీ సోమేశ్వర శివాచార్య మహా స్వాములు బిచ్కుంద మట్టం, ష.బ్ర. శ్రీ శివయోగి శివాచార్య మహాస్వాములు సంకటపల్లి, పూజ శ్రీ అవధూత దస్తగిరి మహారాజ్ గారు బర్దిపూర్, సదాశివపేట ఎడ్ల బజార్ లింగాయాత్ సమాజం అధ్యక్షులు గందిగ రాజుగారు, చౌకిమట్టం అధ్యక్షులు చీలమల్లన్న గారు మరియు అధిక సంఖ్యలో భక్తులు సమాజ పెద్దలు పాల్గొన్నారు



## భారత రాజ్యాంగం ఒక విప్లవాత్మకమైన లిఖిత గ్రంథం



గద్వాల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) రాజ్యాంగం అమలు అయ్యి 75సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గద్వాల పట్టణంలోని డికె. బంగ్లా లో బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి, రాజ్యాంగ పుస్తకం కు పూలమాలలతో అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూప్రపంచంలో ఇతర దేశ రాజ్యాంగాలు పలు మార్లు సవరణ చేయడం జరిగింది. కానీ ఇంతవరకు భారతదేశ రాజ్యాంగం ఇప్పటికి అదే కొనసాగుతుందని అది అంబేద్కర్ గొప్పతనం, మన భారత దేశ గొప్పతనం అని అన్నారు. చాలా దేశాలు మన దేశ రాజ్యాంగాన్ని మెచ్చుకుంటున్నారని తెలిపారు. భారత రాజ్యాంగం ఒక విప్లవాత్మకమైన లిఖిత గ్రంథం. ప్రత్యామ్నాయ భావజాలంతో కూడిన దేశ అభివృద్ధికి సంబంధించిన పత్రం. బాబా సాహెబ్ అంబేద్కర్ తన పూర్తి సమయాన్ని, మేధస్సును రాజ్యాంగ రచనపై కేంద్రీకరించి తన ఆరోగ్యాన్ని సైతం పణంగా పెట్టారు అని తెలిపారు.చివరిగా రాజ్యాంగ ప్రియాంబుల్ ను జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే అందరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ మాజీ కన్వీనర్ రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్,రాష్ట్ర బిజెవైఎం కార్యవర్గ సభ్యుడు ఢిల్లీ వాలా క్రిష్ణ, బిజెవైఎం జిల్లా నాయకులు కోట్ల వీరేష్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పాండు రెడ్డి,ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు డబ్బిలేటి నరసింహ, బిజెపి సీనియర్ నాయకులు గీత రెడ్డి, మోహన్ రెడ్డి, రమేష్, కుర్వపల్లి శ్రీను, తదితరులు ఉన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో భవన నిర్మాణానికి శంకుస్థాపన పూజ

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 26( వుదయం ):అంతర్గామ్ వడ్డెర కాలనీ మోతెలో తూర్కాస్ నగర్ అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా అంతర్గామ్ అంగన్వాడీ కేంద్రం లో సీమంతం , టీ. హెచ్. ఆర్.పంపిణి నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాటు డి డబ్ల్యూఓ నరేష్
సీడీపీఓ మమత మేడం , ఎంపీడీఓ రమాదేవి , సూపర్వై సర్స్ లావణ్య, స్వరూపరాణి, ఏ ఈ రాజమల్లయ్య , పంచాయతీ సెక్రెటరీ, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్,తల్లులు, పిల్లలు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే స్థానిక సంస్థల సర్పంచ్ పోటీకి సిద్ధం అంటున్న యువత

### గైక్వాడ్ సాయినాథ్ ఝరి బి గ్రామం అవకాశం ఇస్తే ప్రజా సేవ చేస్తా గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా

నిర్మల్ జిల్లా తానూర్ మండలం నవంబర్ 26 వుదయం విలేఖరి మండలంలోని ఝరి బి గ్రామం నుండి రాబోయే స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో చాలా మంది యువత స్థానిక సంస్థల ఎన్నికలు అయినటువంటి రాబోయే సర్పంచ్ ఎన్నికలలో భాగంగా తానూర్ మండలం ఝరి బి గ్రామం నుండి గైక్వాడ్ సాయినాథ్ ఝరి బి గ్రామం మరియు ఝరి బి.తండా గ్రామాలకు ఎన్నో సేవా కార్యక్రమాలు అలాగే వాళ్ళ వెన్న ఉంటూ నిత్యం ప్రజా సేవలో ఉంటూ ఎవరికైనా ఆసుపత్రిలో పాలైన కూడా నేనున్నానంటూ ముందు ధైర్యం చూపి వెళ్లి ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటూ గ్రామ ప్రజలకి నేను ఉన్నాను అని భరోసా అలాగే చాలా రోజులు కూడా వాళ్ళ ఊరు నుంచి వచ్చే పేషెంట్లు ఏరియా హాస్పిటల్ కావచ్చు అలాగే ప్రైవేట్ ఆసుపత్రులు కావచ్చు గ్రామంలో యువతకు మరియు వృద్ధాప్య లకు పెన్షన్ లు, కానీ అలాగే యువతి మరియు యువకులకు చాలా ప్రోత్సాహకం నిత్యం



గ్రామ ప్రజా సేవలో ఉంటూ ఇలాంటి అనేక సేవ గుణంతో ముందుకు వెళ్లారు అని ఆయన వెల్లడించారు.నిజమైన వ్యక్తి అయినటువంటి సాయినాథ్ గారు ఎన్నో రాత్రులు కూడా వాళ్లతోనే పేషెంట్ దగ్గర ఉండి హాస్పిటల్ లోనే పడుకొని ఇలాగే అనేక సేవా కార్యక్రమాలు చేశారు. కావున జరీ బి గ్రామ ప్రజలు కూడా ఆయనకు మద్దతు పలుకుతున్నారు. ఇలానే నిస్వార్థంతో పని చేస్తే కచ్చితంగా రాబోయే స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు అనగా మేము జర్రీ బి గ్రామ ప్రజలు ఆశీర్వదించాలని అలాగే ఆశీర్వదించినట్లయితే మారుమూల గ్రామం అయినటువంటి మహారాష్ట్ర బార్డర్ లో ఉన్న గ్రామం నికి ప్రజలు ఆశీర్వాదం ఇస్తే యొక్క మారుమూల జరి బి గ్రామానికి ఎంతో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన చెప్పడం జరిగింది.

## రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహన సదస్సు



అలంపూర్ నవంబర్ 26 (వుదయం ప్రతినిధి)

భారత రాజ్యాంగ 75 వ దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహనా సదస్సు అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి, అలంపూర్ తాలూకా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ మిథున్ తేజ ఆధ్వర్యంలో అలంపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. భారత రాజ్యాంగం 75వ దినోత్సవము సందర్భంగా ప్రత్యేక న్యాయ అవగాహన సదస్సు చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థి దశ ప్రతి వ్యక్తి జీవితంలో చాల ముఖ్యమైన దశ అని, అందులో ఇంటర్మీడియేట్ విద్య చక్కటి భవిష్యత్ కు పునాది అన్నారు. రాజ్యాంగంలో ప్రతి వ్యక్తి సమాజంలో ఎలా బతకాలో, ప్రతి వ్యక్తికీ స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం కల్పించిందని అన్నారు. విద్యార్థి దశ నుండి రాజ్యాంగం కలిపించిన మౌలిక సూత్రాల పట్ల అవగాహన ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కుమార్, న్యాయవాదులు యూదుర్ బాషా, తిమ్మారెడ్డి, శ్రీధర్ రెడ్డి రాజేశ్వరి, కిషన్ రావు, కరుణాకర్ రావ్, వెంకటేష్, మధు, ఉమాపతి, కళాశాల ప్రధానాచార్యులు పద్మావతి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. కళాశాల సిబ్బంది జడ్జి ని శాలువాతో సత్కరించి రాజ్యాంగ 75వ దినోత్సవాన్ని తమ కళాశాలో నిర్వహించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

## మండలంలో అభివృద్ధి పనుల ప్రారంభించిన ఎమ్మెల్యే జారే



అశ్వరావుపేట ,నవంబర్26(వుదయం ప్రతినిధి):

అశ్వారావుపేట మండలంఅశ్వారావుపేట, పేరాయిగూడెం గ్రామపంచాయతీలలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా విజయోత్సవాలలో భాగంగా అభివృద్ధి పనులను ప్రారంభించి అశ్వారావుపేట మండల వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం జరిగినటువంటి అభివృద్ధి సంక్షేమం గురించి ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు...

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



గద్వాల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి)ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాలతో ఎంతో గుర్తింపు ఉన్నదని మనమంతా రాజ్యాంగ స్ఫూర్తితో పని చేస్తూ ప్రజలకు మరింత సమర్ధవంతమైన సేవలందించాలని జిల్లా పోలీస్ కార్యాలయ ఏ ఓ సతీష్ కుమార్ అన్నారు. భారత రాజ్యాంగం ఆమోదించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అదేశాల మేరకు రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఏ.ఓ. మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని తెలిపారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాలుగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా సిబ్బంది చే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఎస్బి,డీసీ ఆర్బి, సిసి ఎస్ ఎస్సై లు శ్రీనివాస్, రజిత, విజయ కుమార్, సీసీ లోహిత్, సూపరింటెండెంట్ నయీం, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దీక్ష దివాస్ కార్యాచరణ సమావేశంలో పాల్గొన్న: మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్..ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ నవంబర్ 26 (వుదయం ప్రతినిధి)ఈ నెల 29న జరిగే దీక్ష దివాస్ విజయవంతం చేయడంలో భాగంగా మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ నందు బిఆర్ ఎస్. పార్టీ కార్యకర్తలతో ముఖ్య సమావేశం నిర్వహించారు. దీక్ష దివాస్ కార్యచరణ పై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ జిల్లా మహిళ జట్టు ఎంపిక పోటీలు

**జిల్లా మహిళా కబడ్డీ అసోసియేషన్ ఛైర్మెన్ డి కె స్నిగ్ధ రెడ్డి**



గద్వాల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ మహిళా కబడ్డీ ఎంపిక ప్రక్రియ ఈ నెల 28 వ తేదీన ఉదయం 10 గంటలకు ఇండోర్ స్టేడియం నందు నిర్వహిస్తున్నారు. ఆసక్తి గల మహిళా క్రీడాకారులు బరువు 75 కేజీలోపు ఉండాలని అన్నారు. ఇక్కడ ఎంపికైన మహిళా కబడ్డీ క్రీడాకారులు వచ్చే నేల 7 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు హైదరాబాద్ లాల్ బహుదూర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడాలో పాల్గొనవలసి ఉంటుందని జిల్లా మహిళా కబడ్డీ అసోసియేషన్ ఛైర్మెన్ డి కె స్నిగ్ధ రెడ్డి, కన్వీనర్ అబ్రహం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆసక్తి గల ప్రతి మహిళా క్రీడాకారులు ఆధార్ కార్డ్ తో హాజరుకావాలని కోరారు.



వుదయం(ప్రతినిది)కామారెడ్డి జుక్కల్ నియోజకవర్గం ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా మద్నూర్ మండలం సుల్తాణపేట్ గ్రామపంచాయతీలో క్యాట్లే షేడ్ నిర్మాణానికి మండలం ప్రత్యేక అధికారి నాగరాజు సర్ గారు శంకుస్థాపన చేయడం జరిగింది . అదేవిధంగా కస్తూర్బా గాంధీ పాఠశాల మరియు బాలికల హాస్టల్ ను తనికి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎంపీవో ఏపీఓ పంచాయతీ సెక్రటరీ మరియు ఇజీఎస్ సిబ్బంది ,గ్రామస్తులు పాల్గొనడం జరిగింది...

## సహకార రంగంలో కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు దక్కిన అరుదైన గౌరవం ...



ఎల్కతుర్తి నవంబర్ 27(వుదయం ప్రతి నిది)

ఈరోజు కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పాలకవర్గ సభ్యులు లిచండీఘర్ రాజ్ భవన్లో హర్యానా గవర్నర్ తెలంగాణ రాష్ట్ర వాస్తవ్యులు గౌ.శ్రీ. బండారు దత్తాత్రేయ గారినిలి మర్యాద పూర్వకంగా కలసి దేశవ్యాప్తంగా ఉన్న సహకార బ్యాంకులలో కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కు గత 9 సంవత్సరాలలో 8సార్లు అత్యున్నతమైన %ఎవర్% బ్యాంక్ అవార్డు వచ్చిన విషయాన్ని తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా గౌరవనీయులైన గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ తెలంగాణకు ఈ గౌరవాన్ని తీసుకువచ్చిన బ్యాంకు అధ్యక్షులు గౌ.శ్రీ. కొండూరు రవీందర్ రావు గారిని, వైస్ ఛైర్మన్ గౌ.శ్రీ పింగిలి రమేష్ గారిని,%జజుూ% సత్యనారాయణరావు గారిని మరియు పాలకవర్గ సభ్యులందరినీ అభినందించడం జరిగింది. తదుపరి సభ్యులందరికి అల్పాహార విందు ఏర్పాటు చేసి గవర్నర్ గారు స్వయంగా వారందరితో కలసి కూర్చుని తిన్నారు. తర్వాత ప్రతి సభ్యుడిని వ్యక్తిగతంగా శాలువాతో సత్కరించి మెమెంటోలను అందించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు ఉచ్చిడి మోహన్ రెడ్డి ముప్పాల రాంచందర్ రావు సింగిరెడ్డి స్వామి రెడ్డి నరేష్ రెడ్డి , రవీందర్ గౌడ్ , శ్రీనివాస్ కృష్ణ ప్రసాద్ రమేష్ రెడ్డి కమలాకర్ గారు తిరుపతి రెడ్డి కోటి సాగర్ గోపాలరావు , %జూ% రమేష్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## మన రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం:జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి



మానకొండూరు 26(వుదయం ప్రతినిధి ): ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జ్ఞాన జ్యోతిని వెలిగించి దేశప్రజలందరికి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్దది మన రాజ్యాంగం అని, తన మేధస్సునంత ఉపయోగించి భవిష్యత్ ను ముందే పసిగటి ప్రపంచనీకే ఆదర్శంగా నిలిచేల అందరికి రక్షణగా ఉండే విధంగా చాల చక్కటి రాజ్యాంగాన్ని అందించరు ఈ మహనుబావుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ సీనియర్ నాయకులు కనుక రాములు మాతంగి లక్ష్మణ్ వంతడుపుల సంపత్, మాతంగి శంకర్, కోయడ మురళి, ఖమ్మం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనం, ఉద్యోగ భద్రత - ప్రభుత్వ సంస్థల రక్షణ కై పోరాడుదాం

**సీఐటీయు ఆధ్వర్యంలో దేశ వ్యాప్త నిరసనలు**



లక్షెట్టిపేట నవంబర్ 26 :( వుదయం ప్రతినిధి):-జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ - సంయుక్త కిసాన్ మోర్చా దేశ వ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం రోజున లక్షెట్టిపేట్ మండలంలోని గాంధీ చౌక్ వద్ద సీఐటీయు ఆధ్వర్యంలో నిరసనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.... కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి సంకీర్ణ ప్రభుత్వం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నది. కార్పొరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్రాన్ని, సాలంబనను తాకట్టు పెడుతున్నది. లేబర్ కోడులను నోటిపై చేయడం,భారత న్యాయ సంహిత చట్టం 2023 ను అమలు చేయడం,నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ ద్వారా కార్పొరేట్ సంస్థలకు,విదేశీ స్వదేశీ వ్యాపారులకు ఆర్థిక వేనులుబాటు కల్పించడం జరుగుతున్నది. రైతుల డిమాండ్ ప్రకారం (%జ%2ం50) పంటలు పెట్టుబడి ఖర్చుకు అదనంగా 50% కలిపి మద్దతు ధరలను పెంచడం లేదు. వ్యవసాయరంగం,ఆహార ఉత్పత్తులకు సబ్సిడీ భారీగా కోతలు విధించింది. పౌరుల ప్రాథమిక హక్కులను హరిస్తున్నది. పౌరహక్కుల ఉద్యమనేత ప్రొఫెసర్ సాయిబాబాను 10 సంవత్సరాల్లో జైల్లో నిర్బంధించి ఆయన మరణానికి కేంద్ర ప్రభుత్వం కారణమైనది. అత్యంత కీలకమైన వ్యవసాయము, పారిశ్రామికం, అసంఘటితరంగా కార్మికులకు కేంద్ర బడ్జెట్లో ప్రాధాన్యత లేదు. 41 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను ప్రైవేటీకరించకుండా చర్యలు తీసుకోలేదు. 61 సింగరేణి బ్లాకులను ప్రైవేటు సంస్థలకు వ్యక్తులకు కట్టబెట్టే ప్రక్రియను ప్రారంభించింది. స్కీం వర్కర్లు లను కార్మికులుగా గుర్తించడం లేదు. ఉద్యోగ భద్రత కల్పించడం లేదు. గ్రామీణ ఉపాధి పథకం హామీలు విపరీతంగా కోతలు విధించింది. వలస కార్మికులను రోడ్లపాలు చేసినది

.పీఎఫ్, ఈఎస్ఐ బోర్డులపై గొడ్డలి వేటు వేసినది. 8 గంటల పని విధానం రద్దుచేసి 12 గంటల పని విధానం అమలు తెస్తుంది. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలపై గత నాలుగు సంవత్సరాలు నుండి రైతుల చలో ఢిల్లీ కార్యక్రమం, కార్మికుల సాధన సమ్మెలు జరిగినాయి. పోరాటాలకి తలొగ్గి హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ప్రజా అనుకూల అంశాలు పరిష్కారం చేయలేదు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ప్రజాసంఘాల డిమాండ్లను పరిష్కరించే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. లేనిచో రాబోయే రోజుల్లో ఉద్యమాలను ఉధృతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాజయ్య, రాజలింగు, దుర్గయ్య, గంగన్న, వెంకటేష్, భూమయ్య అశోక్ తదితరులు పాల్గొన్నారు

## రఘునాథపురం గ్రామంలో అంగన్వాడీ బిల్డింగ్ కు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 26 వుదయం ప్రతినిధి: రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో నూతన అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంగళవారం శంకుస్థాపన చేశారు. అంతకు ముందు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గ్రామపంచాయతీ కార్మికులకు జాతీయ ఉపాధి హామీ పథకంలో వందరోజులు పూర్తి చేసుకున్న వృద్ధులకు సన్మానించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయవత్సవాలలో భాగంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అందులో భాగంగా ఆలేరు నియోజకవర్గం రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, బల్ల యాదేశ్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, అంగన్వాడీ టీచర్లు ప్రజా ప్రతినిధులు ,అధికారులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఘన స్వాగతం పలికి సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు

# ప్రపంచంలో ఏకైక గ్రంథం భారత రాజ్యాంగం

వర్ధన్నపేట నవంబర్ 26 (వుదయం ప్రతినిధి ):మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. మంగళవారం వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జక్కి శ్రీకాంత్ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగం అనేది ప్రపంచంలోనే అత్యున్నతమైన అతి పెద్ద రాజ్యాంగంలో గుర్తింపు పొంది ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయంగా నిలిచిన రాజ్యాంగం భారతదేశంలో ఎంతో ఆదరణ ఉన్నటువంటి పాలన భారత రాజ్యాంగంలో శాసన వ్యవస్థ పాలన వ్యవస్థ న్యాయ వ్యవస్థ ప్రాథమిక హక్కులు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం మత స్వతంత్రం అనే గొప్ప హక్కులను విద్యావరమైన హక్కులు కల్పించినటువంటి గొప్ప రాజ్యాంగం మనందరికీ ఉండడం ఈ దేశానికి ఎంత గర్వకారణమని



అన్నారు. మధ్యకాలంలో కొంతమంది రాజ్య విద్రోహ శక్తులు రాజ్యాంగం పట్ల అపహాస్యం చేయడం రాజ్యాంగం గురించి తక్కువగా మాట్లాడడం చేయడం తగదని అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించలేని వ్యక్తులు ఈ దేశంలో ఉండే హక్కు లేదని తెలియజేశారు. భారత రాజ్యాంగం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆత్మ వంటిది అని అన్నారు. అంబేద్కర్ ఆలోచన అంబేద్కర్ జ్ఞానం అంబేద్కర్ ఆశయం భారత రాజ్యాంగం అని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో రెవల్యూషన్ సోషలిస్ట్ పార్టీ ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్ల కుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు దుబ్బ యాకయ్య, వర్ధన్నపేట నియోజకవర్గం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మామిండ్ల చెన్నయ్య, ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి, అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద, అయిత సమ్మయ్య, రమేష్, సుమల, మంజుల, రాధిక, అనూష, తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం రోడ్ల నిర్మాణానికి 20 కోట్ల 86 లక్షల రూపాయల నిధుల మంజూరు



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు రూరల్ ,నవంబర్26(వుదయం ప్రతినిధి): గ్రామాల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం రోడ్ల నిర్మాణానికి 20 కోట్ల 86 లక్షల రూపాయల నిధుల మంజూరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.

ప్రజాపాలన వారోత్సవాలలో భాగంగా సి ఆర్ ఆర్ పథకం ద్వారా నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల పరిధిలో నూతన రోడ్ల నిర్మాణానికి 20 కోట్ల 86 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని నందిగామ నుండి బానూరు గ్రామం వరకు కోటి రూపాయలు అంచనా వేయడంతో నిర్మించి తలపెట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థావన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన అభివృద్ధి పనులకు రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం నందిగామ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 50వేల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, గోపాల్,. శ్రీశైలం యాదవ్, ఎంపీడీవో యాదగిరి, పంచాయతీరాజ్ విభాగం డి ఈ సురేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని విద్యార్థులు పెంపొందించుకోవాలి.!

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద**
**- కేంద్ర సమాచార శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకల**
**- భారత దేశం యొక్క అత్యంత విశిష్టత మన రాజ్యాంగమని కొనియాడిని జిల్లా కలెక్టర్**




వరంగల్, నవంబర్ 26(వుదయం జిల్లా ప్రతినిధి) : భావిభారత పౌరులైన విద్యార్థులు రాజ్యాంగ స్ఫూర్తిని తెలుసుకోవడంతో పాటుగా పాటిస్తూ ముందుకు సాగాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు. రాజ్యాంగం ఆమోదింపబడి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా వేడుకలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఈ స్ఫూర్తి పెరుగుతుందని ఆమె కొనియాడారు. కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ సూరునేని ఆధ్వర్యంలోని ఏవీవీ డిగ్రీ కళాశాలలో నేడు ఏర్పాటు చేసిన రాజ్యాంగ దినోత్సవ ఛాయా చిత్ర ప్రదర్శనకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.

వ్యాసరచన, వక్తృత్వ వికాస సహా వివిధ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన అనంతరం సభను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రసంగించారు. . ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం భారత ప్రత్యేకత అని పేర్కొన్న కలెక్టర్ రాజ్యాంగ స్ఫూర్తిని విద్యార్థులు పాటించడమే కాకుండా ఇతరులు నిర్వర్తించేలా సైతం చేయాలని కోరారు. భిన్నత్వంలో ఏకత్వం అనేది భారతదేశం ప్రత్యేకత అని పేర్కొంటూ మన దేశ రాజ్యాంగం ప్రపంచంలో అనేక దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలను దూరంగా ఉంచడంలో రాజ్యాంగం కీలక పాత్ర పోషించిందని అన్నారు. విద్యార్థులు రాజ్యాంగానికి సంబంధించిన ప్రాథమిక సూత్రాలు, ఆదేశిక సూత్రాలు హక్కులు విధుల గురించి చదవడంతో పాటుగా ఆచరించడంపై సైతం దృష్టి సారించాలని సూచించారు. పౌరులుగా రాజ్యాంగ పరిమితులకు లోబడి ప్రశ్నించే అవకాశం ఈమేరకు ముందుండాలని తెలిపారు. ఇలాంటి ఫోటో ఎగ్జిబిషన్లు విద్యార్థులలో రాజ్యాంగం పట్ల మరింత గౌరవభావం పెంపొందించేందుకు దోహదపడ్డారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫోటో బూత్ వద్ద విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ ఫోటోలు దిగి వారిలో ఉత్సాహం నింపారు. కార్యక్రమ నిర్వాహకులైన కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరునేని మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు అవడాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఏడాది పాటు వేడుకలు నిర్వహిస్తున్నదని తెలియజేశారు. 1949, నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించారని పేర్కొంటూ, రాజ్యాంగ రచనలో డా. బీఆర్ అంబేద్కర్ ప్రధాన భూమిక పోషించారన్నారు. రాజ్యాంగ పీఠిక ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని మనమందరం తెలుసుకోవచ్చునని వివరించారు. రెండు రోజుల పాటూ కొనసాగే ఈ ఎగ్జిబిషన్ను వీక్షించాలని ఆయన కోరారు. ఏవీవీ కళాశాల ప్రిన్సిపల్ భుజేందర్ రెడ్డి మాట్లాడుతూ 75 ఏళ్ల గణతంత్రంలో 106 సార్లు రాజ్యాంగ సవరణలు జరిగాయని పేర్కొన్నారు. రాజ్యం పదిలంగా ఉంది అంటే అందుకు కారణం సామాన్య జనం అని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరునేని ఆధ్వర్యంలో రాజ్యాంగ పీఠికచే భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో పాటుగా వేదికపై రాజ్యాంగ పీఠిక ప్రత్యేకంగా ప్రదర్శింపచేశారు. కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ పీఠికలోని అంశాలతో హాజరైన వారిచే ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులనై కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ అధికారి శ్రీధర్ సూరునేని, డీపీఆర్ఓ ఆయుబ్ అలీ, ఎంఈఓ అశోక్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, వివిధ కాలేజీల బోధన సిబ్బంది, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## 1 లక్ష 75 వేల రూపాయల ఎల్ ఓ సి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



గద్వాల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల నియోజకవర్గం గద్వాల మండల పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన జి. వీరేష్ తండ్రి జి. వీరన్న కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 1లక్ష 75 వేల రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ట్రిబ్యునల్ ఛైర్మన్ బండారి భాస్కర్, పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ ఎమ్ ఏ. సుభాన్, నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, నరేందర్ రెడ్డి, శ్యామ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా చేస్తున్న నిందితుల అరెస్ట్.

## నర్సంపేట సిఐ డి. రమణమూర్తి.



నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 26.నర్సంపేట లో తనిఖీ చేస్తున్న పోలీసులకు గంజాయి రవాణా చేస్తున్న నిందతలను పట్టుకుని అరెస్టు చేసినట్లు నర్సంపేట సీఐటీ రమణమూర్తి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రానికి చెందిన పుల్లూరి రాజేష్ %o/శీ% సాంబయ్య, వయస్సు 21 సం.లు, కులం: గౌడ, వృత్తి కిచెన్ వర్క్, గొట్కుల నవీన్ %o/శీ% వీరన్న, వయస్సు 22 సం.లు, కులం లక్కమారి కాపు, వృత్తి విద్యార్థి, అను ఇద్దరు చిన్న నాటి నుండి స్నేహితులనీ, గతం లో వారిద్దరూ హైదరాబాద్ నందు గల బొడ్ ఉప్పల్ లోని ఒక వాటర్ ప్లాంట్ నందు పని చేసిన సమయంలో గంజాయి తాగుడుకు అలవాటు అయినారనీ. అప్పటి నుండి వారు తరుచు గంజాయి తాగుచు ఉండేవారన్నారు. అలా వారు ఇద్దరు కలిసి తమ గ్రామం అయిన ఖానాపురం నుండి హైదరాబాద్ కి వెళ్లి అక్కడ ఒక గుర్తు తెలియని మహిళ వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసుకొని తిరిగి తమ స్వగ్రామం అయిన ఖానాపురంకి వస్తుండగా నర్సంపేట్ లోని మహబూబాబాద్ రోడ్ లో గల భైరవ వైన్స్ వద్ద వాహనాలు తనిఖి చేస్తున్న నర్సంపేట పోలీస్ వారికి పట్టుబడినట్టు తెలిపారు.

పట్టుబడిన నిందితుల వద్ద నుండి 440 గ్రాముల ఎండు గంజాయి దాని విలువ %=o%. 11,000/-, 1- సెల్ ఫోన్, 1- ద్విచక్ర వాహనం ను రికవరీ చేసి ఇద్దరి వ్యక్తులను రిమాండ్ కి తరలించినట్టు సిఐ డి రమణమూర్తి తెలిపారు. ఈ కేసులు ఛేదించడం లో ప్రతిభ కనబరిచిన నర్సంపేట సీఐ డి. రమణ మూర్తి, ఎస్సై లు సిహెచ్. రవి కుమార్, జి. అరుణ్, హెడ్ కానిస్టేబుల్ ఎం. బాబు, మరియు పిసి లు కె. రవి, టి. రమేష్, జి. నాగరాజు, బి. మాన్ సింగ్, రవీందర్, హొంగార్డ్స్ మరియు ఇతర సిబ్బందిని సిపి, డిసిపి అభినందించారు.

# ధాన్యం కొనుగోలు వేగంగా సమర్థంగా జరపాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 26(వుదయం ప్రతినిధి)ధాన్యం కొనుగోలు వేగంగా, సమర్థంగా జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం గణపురం మండలం అప్పయ్యపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరును తనిఖీ చేస్తూ,ట్యాబ్ ఎంట్రీలలో ఆలస్యం జరుగకుండా వేగంగా చేయాలని ఆదేశించారు. మిల్లింగ్ ఎంట్రీలు కూడా సకాలంలో చేయడం వల్ల రైతులకు డబ్బులు వేగంగా చెల్లించడానికి వీలుపడుతుందని తెలిపారు. సకాలంలో చెల్లింపు చేయడంతో రైతుల అవసరాలకు డబ్బు ఉపయోగపడుతుందని ఇది ఆయన పేర్కొన్నారు. కొనుగోలులో అధికారులు, సిబ్బంది మరింత జాగ్రత్తగా వ్యవహరించి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఇటువంటి చర్యల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, సమయానుకూలంగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఎఫ్ఏక్యూ వచ్చిన ధాన్యం కొనుగోలు లో జాప్యం చేయొద్దని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం కేటాయించిన మిల్లులకు రవాణా చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉండటం వల్ల ఇతర రైతులు ధాన్యం ఆరబెట్టటానికి. ఇబ్బంది వస్తుందని అందువల్ల తక్షణమే రవాణా చేయాలని సూచించారు. వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయని ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున మరింత సన్నద్ధతో ఉండాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమాలు అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, పిఎసిఎస్ చైర్మన్ కుమార్ యాదవ్, సీఈఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ లో అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి.!

## - జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



హనుమకొండ, నవంబర్ 26(వుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు లోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ ని కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను అధికారులను, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ప్రతినిధులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులకు పాఠం చెబుతుండగా కలెక్టర్ పాఠ్యాంశ బోధన తీరును పరిశీలించారు. పాఠశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ముల్కనూర్ లోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించినట్లు తెలిపారు. ఈ పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులు, వసతుల కల్పన నిమిత్తం రూ. 30 లక్షల ను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులలో విద్యుత్ పనులు పూర్తయ్యాయని, టాయిలెట్స్ మరమ్మతు పనులు దాదాపు పూర్తయ్యాయని తెలిపారు. ఫ్లోరింగ్ పనులు నడుస్తున్నాయని అన్నారు. పాఠశాలలో కొనసాగుతున్న ఫ్లోరింగ్ పనులను త్వరితగతిన వచ్చేనెల నాటికి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మధ్యాహ్న భోజనం వండుతున్న కిచెన్ షెడ్ కు సంబంధించి మిగిలి ఉన్న ఫ్లాట్ ఫాం పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో హ్యాండ్ వాష్ ఏరియా, తదితర పనులను కూడా వచ్చే పది రోజుల్లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా లేదా అని పరిశీలించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రమాణాల ప్రకారం పౌష్టికాహారం నాణ్యతతో అందిస్తున్నారా లేదా అని తనిఖీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం మెనూ ప్రకారం నాణ్యతతో పౌష్టిక ఆహారం అందుతుందా లేదా అనేందుకు జిల్లా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కమిటీని నియమించినట్లు చెప్పారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో భోజనం అందిస్తున్నారా లేదా అనేది పరిశీలించినట్లు పేర్కొన్నారు. మెనూ ప్రకారం అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలలో భోజనాన్ని అందిస్తున్నారా లేదా అని పరిశీలించేందుకు ఒక్కో మండల స్థాయి అధికారికి మూడు నాలుగు పాఠశాలలను కేటాయించినట్లు తెలిపారు. అధికారుల కేటాయించిన విధంగా మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని తనిఖీ చేసేందుకు బాధ్యతలను అప్పగించినట్లు చెప్పారు. రెగ్యులర్ గా మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని కలెక్టర్ అన్నారు. అదేవిధంగా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సామాజిక ఆర్థిక సర్వే డేటా ఎంట్రీ కేంద్రాన్ని పరిశీలించినట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా పరిశీలించినట్లు చెప్పారు. వంద శాతం సర్వే జిల్లాలో పూర్తయిందని, అర్బన్ ఏరియాలో తాళాలు వేసి ఉన్నాయి ఇళ్లలో కొన్నిమాత్రమే మిగిలి ఉన్నాయన్నారు. వీటిని కూడా మూడు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో డేటా ఎంట్రీ ప్రక్రియ మొదలైందన్నారు. సర్వే వివరాల డేటా ఎంట్రీ కూడా ఆరు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.

లివిద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్లి

ముల్కనూరులోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ కళాశాలలో విద్యార్థులతో కలిసి కలెక్టర్ ప్రావిణ్య మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో డీఈఓ వాసంతి, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, ఏఈ వినయ్, పాఠశాల ప్రిన్సిపల్ ఎండి రెహమాన్ ముజీబ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన కుటుంబ నియంత్రణ శిబిరం.



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 26( వుదయం ): జిల్లాలోని జై శెట్టి రాంవెల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన కుటుంబ నియంత్రణ శిబిరం విజయవంతం అయిందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ యాకూబ్ పాషా ఎన్ ఎస్ వి సర్జన్ గా పాల్గొని 36 మందికి పిల్లలు కాకుండా వేసెక్టమి ఆపరేషన్ (ఎన్ ఎస్ వి - కోత కుట్టు లేని) కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయడం జరిగినదని తెలిపారు. లబ్ధిదారులు ఎక్కువగా వస్తున్నందున మరిన్ని కుటుంబ నియంత్రణ శిబిరాలు నిర్వహించేలా తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఒకరు లేదా ఇద్దరు పిల్లలు కలిగిన తర్వాత వెంటనే వేసెక్టమీ ఆపరేషన్ చేయించుకున్నట్లయితే " చిన్న కుటుంబం చీకూ చింతలేని కుటుంబంగా" మెలగొచ్చని , ఆర్థికంగా ఎదగవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ మరియు కుటుంబ నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి, ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్, వైద్యాధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు

# కలెక్టరేట్లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



వరంగల్ వెస్ట్, నవంబర్ 26(వుదయం విలేఖరి)75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని వరంగల్ జిల్లా కలెక్టరేట్లో మంగళవారం ఘనంగా నిర్వహించి రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లడుతూ.. మన రాజ్యాంగాన్ని ఆమోదించి మనకు మనం అర్పించుకున్న దినంగా రాజ్యాంగ దినోత్సవాన్ని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, పర్యవేక్షకులు రమేష్, చంద్రశేఖర్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రోడ్లు అధ్వాన్నంగా మారాయి.

**అందోల్ నియోజకవర్గం లో 30 కోట్లతో రోడ్ల మరమ్మతులకు శంకుస్థాపన..**

**కుల గణన పూర్తి కావస్తున్నది.త్వరలో ప్రభుత్వానికి నివేదిక..**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ..**





అందోల్ , ,నవంబర్26(వుదయం ప్రతినిధి): గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రోడ్ల మరమ్మత్తులు లేక రాష్ట్రంలో రోడ్లన్నీ అధ్వాన్నంగా తయారయ్యాయి అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం అందోల్ నియోజకవర్గంలో సుమారు 30 కోట్లతో వివిధ రోడ్డు పునర్నిర్మాణం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో రోడ్లు మరమత్తు పనులు చేపట్టకపోవడం తో రోడ్లన్నీ అధ్వానంగా తయారయ్యాయి అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల పునర్నిర్మాణ పనుల్లో ఉందన్నారు. అందులో నియోజకవర్గంలో రూ .30 కోట్లతో వివిధ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసినట్లు మంత్రి తెలిపారు. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం కోడూరు ఎక్స్ రోడ్డు నుండి కొండారెడ్డిపల్లి ఎక్స్ రోడ్ వరకు 4.69 కోట్లతో, డాకుర్ పిడబ్ల్యుడి రోడ్డు నుండి పోతిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్ వరకు 2.38 కోట్లతో, రోళ్ల పహాడ్ గేట్ నుండి గ్రామం వరకు 1.40 కోట్లతో రోడ్డు నిర్మాణం పనులకు మంత్రి దామోదర్ శంకుస్థాపన చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని అన్ని రోడ్లకు మరమ్మతు పనులు చేపట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే కులగణన కార్యక్రమం పూర్తికావస్తుందన్నారు.సామాజిక ఇంటింటి సర్వే పూర్తికాగానే ప్రభుత్వం నీకు నివేదిక అందజేయున్నట్లు తెలిపారు. చలికాలంను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు గురుకుల పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు గురుకుల పాఠశాల విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు మేస్చార్జీలు పెంచిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించేలా చర్యలు చేపట్టిందన్నారు. చలికాలంలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్, పంచాయతీ రాజ్ , ఎస్ ఈ జగదీశ్ , ఆర్ డి ఓ పాండు , మండల ప్రత్యేక అధికారి , ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా పై అఖిలపక్ష సమావేశం



చిట్యాల నవంబర్ 26(వుదయం ప్రతినిధి) చిట్యాల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నాడు ఓటరు తుది జాబితా పై వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. తాము వెలవరించిన ఓటరు జాబితా పై అన్ని పార్టీల నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని 18 గ్రామపంచాయతీలో వార్డుల వారిగా కొత్త ఓటర్లను నమోదు చేయడం జరిగింది. మండలంలో నూతనంగా ఓటు హక్కు నమోదు చేసుకున్నవారు మహిళలు 287 పురుషులు 205 మొత్తము 492 ఓటర్లు నూతనంగా ఓటు హక్కు నమోదు చేసుకున్నట్లు ఎంపీడీవో ఎస్ పి జయలక్ష్మి తెలిపారు.ఈ కార్యక్రమంలో గుండ్రంపల్లి సెక్రటరీ కృష్ణయ్య సిబ్బంది వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

లక్షెట్టిపేట్,నవంబర్ 26:( వుదయం ప్రతినిధి):- లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాలకు నేడు గంటపాటు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని ఏ డీ ఈ ప్రభాకర్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లక్షెట్టిపేట మండలంలోని 132/33 కేవీ శాంతాపూర్ సబ్ స్టేషన్ లో అత్యవసర మరమ్మత్తుల నిమిత్తం నేడు ఉదయం 9:30 నుండి 10:30 వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందన్నారు. కావున వినియోగదారులు విద్యుత్ శాఖ వారి విన్నపాన్ని గమనించి,సహకరించగలరని ఆయన కోరారు.

# నల్లగొండలో మినీ జాబ్ మేళ

నల్లగొండ నవంబర్ 26(వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు పలు ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాలను కల్పించుటకు నవంబర్ 30న జిల్లా ఉపాది కల్పన కార్యాలయము,(ఐటి ఐ క్యాంపస్) నందు జాబ్ మేళ నిర్వహించనున్నట్లు నల్గొండ జిల్లా ఉపాధికల్పన అధికారి యన్ పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక కాబడిన వారికి రూ. 10వేల నుండి 20వేల వరకు జీతం ఇవ్వబడుతుంద ని ఎస్.ఎస్. సీ, ఇంటర్,ఐటిఐ,డిగ్రీ, బిఫార్మసి, ఎం ఫార్మసీ, పీజీ చదివిన 18 నుండి 35సం.కలిగిన ఆసక్తి గల అభ్యర్థులు తమ యొక్క బయోడేటా తీసుకోని జిల్లా ఉపాధికల్పన కార్యాలయము, ఐ టి ఐ క్యాంపస్ లో హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం. 7893420435/7095612963 లని సంప్రదించాలని తెలిపారు.

# వివేక్ వెంకటస్వామి మంత్రి పదవి కోసం మాలల ఉద్యమం చేస్తుండు

**మాదిగ జేఏసీ పార్లమెంట్ కన్వీనర్ వంగూరి జయశంకర్**



మాదిగ జాతి ఓట్లతో గెలిచిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మంత్రి పదవి కోసమే మాలల ఉద్యమం చేస్తున్నాడని మాదిగ జేఏసీ పార్లమెంట్ కన్వీనర్ వంగూరు జయశంకర్ అన్నారుమంగళవారం నాడు జిల్లా కేంద్రంలోని దేవకి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మాదిగ జేఏసీ ముఖ్య నాయకుల సమావేశంలో పార్లమెంట్ ఇంచార్జ్ జయశంకర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ధర్మాసనం జడ్జీలు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా రాష్ట్రాల వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇచ్చారని ప్రస్తావించారు తిరిగి మాల సోదరులు సుప్రీం ధర్మాసనం ముందు రివ్యూ పిటిషన్ వేయగా ధర్మాసనం ఏకగ్రీవంగా పిటిషన్ను అనుమతించక కొట్టేసినట్లు పేర్కొన్నారు ఇక ఆ విషయంలో ఎటువంటి కోర్టుకు వెళ్లే అవకాశాలు లేదని అయినా గత కొన్ని రోజులుగా మాదిగ జాతి ఓట్లతో గెలిచిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ రాష్ట్రంలో మంత్రి పదవి కోసం కొంతమంది ముఖ్య నాయకుల తెరవెనుక ఉండి రాష్ట్రవ్యాప్తంగా సభలు సమావేశాలు నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ మంత్రి పదవి కోసం మాల సోదరులను రెచ్చగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మాలల్లో మేధావులు ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు ప్రకటించినప్పటికీ ఇంకా ఉద్యమం చేయడం తగదని ఇలాంటి తప్పుడు ఉద్యమాలను ఆపకుంటే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ నెల 28న మహబూబ్నగర్ మక్తల్ దేవరకద్రలో డాక్టర్ పిడమర్తి రవి గారి కార్యచరణ ఉంటుందని మాదిగ సంఘాల నేతలు హాజరుకావాలని కోరారు అనంతరం నాగర్కర్నూల్ మున్సిపాలిటీ అధ్యక్షునిగా కావలి రామును నియమించారు ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ మండల అధ్యక్షులు మంతటి హుస్సేన్ రాము మహేష్ తదితరులు పాల్గొన్నారు

# విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి...

-విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామలలో విధిగా పర్యటించాలి...
-నూతన సాంకేతిక వ్యవస్థ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి...
-వార్షిక తనిఖీల్లో భాగంగా జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ...
-జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్



కోరుట్ల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ సూచించారు మంగళవారం వార్షిక తనిఖీ లో భాగంగా జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చునన్నారు ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5ఏస్ అమలు చేసిన తీరును విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఏస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదే విధంగా ఫైల్స్ క్రమ పద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు రికార్డ్ రూమ్ రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాలపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమ శిక్షణతో ఉండాలని సూచించారు పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలని సూచించారు ఈసందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్ సిఐ కృష్ణ రెడ్డి ఎస్సైలు సుధాకర్ దత్తాత్రి కుమారస్వామి సతీష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# కోళ్ల ఫారం నిర్మాణానికి భూమి పూజ...



కోరుట్ల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామానికి చెందిన ఐలేని జగదీశ్వర్ కు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా మంజూరు కాపాడిన కోళ్ల ఫారాన్ని మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్ భూమి పూజ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ప్రజాపాలన విజయోత్సవాలు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేస్తూ గ్రామంలోని 100 రోజులు పూర్తయిన ఉపాధి హామీ పథక కూలి గ్రామ పారిశుధ్య కార్మికులను సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ ఎంపీ ఓ కృపాకర్ పంచాయతీ కార్యదర్శి శేఖర్ ఏపీవో మమత ఈసి దారాసింగ్ టిఏ స్రవంతి పైడిమడుగు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనార్ధన్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ



గద్వాల నవంబర్26 (వుదయం ప్రతినిధి) వసతి గృహాలలో పారిశుద్ధ్యం తో పాటు వంట గది, స్టోర్ రూమ్ ల నిర్వహణ బాగుండాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి/మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం గద్వాల మండలంలోని పుటాన్ పల్లి గ్రామంలో గల గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాన్ని ఆయన ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆకస్మికంగా తనకి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వసతి గృహాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు వారికి మంచి ఆహారం, మెరుగైన ఆరోగ్యం, విద్య సౌకర్యం కల్పించేందుకు వసతి గృహాలలో మంచి సదుపాయాలు కల్పించాలన్నారు. వారి మానసిక అభివృద్ధికి డైట్, కాస్మోటిక్ చార్జీలను గతం కన్నా 40 శాతం ఎక్కువ పెంచడం జరిగింది తెలిపారు. వసతి గృహాల నిర్వాహకులు వారి పట్ల నిర్లక్ష్యం వహించకుండా మంచి భోజనంతో పాటు పరిసరాలను ఉంచాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3వ తరగతి నుండి 7 తరగతీ వరకు డైట్ ఛార్జీలు నెలకు ?950 నుండి ?1,330 కి పెంచడం జరిగిందని, 8 నుండి 10 తరగతి వరకు నెలకు ?1,100 నుండి ?1,540కి పెరిగాయన్నారు. అలాగే ఇంటర్మీడియట్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయి విద్యార్థులకు నెలకు ?1,500 నుండి ?2,100 కి పెంచడం జరిగిందని తెలిపారు. అదనంగా, విద్యార్థులు సరైన వ్యక్తిగత పరిశుభ్రతను పాటించేలా చూసేందుకు కాస్మెటిక్ ఛార్జీలను కూడా గణనీయంగా పెంచబడ్డాయన్నారు.

# అంగరంగ వైభవంగా పాలెం వెంకన్న ఆలయం లో కోటి దీపోత్సవం

-పరమశివునికి ఎంతో ప్రీతికరం కార్తీకం
-దాతల, భక్తుల సేవలు అభినందనీయం.



నాగర్ కర్నూల్ నవంబర్ 26(వుదయం ప్రతినిధి) ఆదిదంపతులైన పరమ శివుని కృపా కటాక్షాలు పొందుటకు సూక్ష్మంలో మోక్షమార్గం కార్తీక దీపారాధన అని, కార్తీక మాసంలో దీపారాధన, అభిషేకం,దానం,వ్రతాలు, నోము, దైవారాధన చేసిన వారికి విశేష ఫలితం దక్కనున్నట్లు డిగ్రీ కళాశాల ఉద్యమకులు ప్రవచకులు కట్టా రవికుమార్ అన్నారు. బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామం లో గల శ్రీ అలర్మేల్ మంగ సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలోని శివాలయం ముందు సోమవారం రాత్రి జరిగిన కోటి దీపోత్సవంలో విశేషంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో దీపారాధన చేశారు. క్రోధి నామ సంవత్సరం కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విశేషంగా సామూహిక రుద్రాభిషేకాలు, అర్చనలు వ్రతాలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వాణాధికారి సిహెచ్ రంగారావు తెలిపారు. సోమవారం రాత్రి కోటి వత్తులతో కార్తిక కోటిదీపోత్సవం సామూహికంగా భక్తులతో దీపారాధన నిర్వహించినట్లు తెలిపారు. భక్తులు అందించిన పూజా సామాగ్రి, వత్తులు,నూనె, సామూహిక కోటి దీపారాధనలో ఉచితంగా అందజేశామని తెలిపారు. కట్ట రవికుమార్ గారిచే కోటి దీపోత్సవ విశిష్టత ప్రవచనం భక్తులను ఎంతో ఆకట్టుకుంది. అనంతరం స్వామివారికి నివేదించిన నైవేద్యం తీర్థ ప్రసాదాలు భక్తులకు వితరణ చేశారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులకువేంకన్న స్వామి అమ్మవార్ల అనుగ్రహం ఎల్ల వేళలా సిద్దించాలని,ఆయురు ఆరోగ్యాలతో ఉండాలని వేద బ్రాహ్మణులు ప్రత్యేకంగా వేదమంత్రో చరణలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గాడి సురేందర్,సోప్పరి బాలస్వామి,గంధం వెంకటేశ్వర్లు,మాజీ మండల పరిషత్ అధ్యక్షులు పి.శ్రీనివాస్ గౌడ్, మాజీ గ్రామ సర్పంచ్ గోవిందు లావణ్య నాగరాజు, డాక్టర్ జె.సూర్యనారాయణ, డాక్టర్ సుప్రియ ఉపాధ్యాయులు కే.గోపాల స్వామి,రాధా, శారద,బి.చంద్రశేఖర్ ఆలయ అర్చకులు జయంత్, శుక్ల, చక్రపాణి,ఆలయ సిబ్బంది బాబయ్య,ఆర్.శివకుమార్, వివిద ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు,మహిళలు,చిన్నారులు, భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

# బ్రిటిష కౌన్సిల నేషనల ఇన్స్టిట్యూట ఆఫ్ టెక్నాలజీ సంయుక్తంగా

-నిర్వహిస్తున్న పరిశోధనకు రాంప్రసాద్ ఎంపిక...



కోరుట్ల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) బ్రిటిష్ కౌన్సిల్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న పరిశోధనకు కోరుట్ల పట్టణానికి చెందిన చౌడారపు రాంప్రసాద్ ఎంపికయ్యారు ఉన్నత పాఠశాల గణిత బోధనలో ద్విభాష దృశ్య ఉపకరణాల ప్రభావం ఉన్న అంశంపై రాంప్రసాద్ నవంబర్ నుండి ఏప్రిల్ 2025 వరకు బ్రిటిష్ కౌన్సిల్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరిశోధన పత్రం తయారు చేయడానికి ఎంపికయ్యారు గత రెండు సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు సులువుగా అర్థం కావడానికి గణితం భౌతిక శాస్త్రం జీవశాస్త్రం సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాలను ద్విభాష పుస్తకాలుగా ప్రచురణ చేయడం జరుగుతుంది పరిశోధనకు ఎంపికైన రాంప్రసాద్ను ప్రధానోపాధ్యాయులు బల్మూరి ఆనందరావు గంగుల నరేష్ మోటూరి రవీందర్ మార్గం రాజేంద్రప్రసాద్లో అభినందించారు

# తహసిల్దార్ కార్యాలయంలో ప్రతిజ్ఞ



జన్నారం,నవంబర్ 26(వుదయం విలేకరి) జన్నారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు,సిబ్బందితో స్థానిక తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఆ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి అధికారులు,సిబ్బంది పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో తహసిల్దార్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిటి రాంమొహన్,ఆర్ఐ లు భానుచందర్,గంగరాజ,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు

# సమాజాభివృద్ధి ధ్యేయంగా సేవలు అందిస్తాం.

-వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 108గవర్నర్ మిడిదొడ్డి రాధాకృష్ణ.



నాగర్ కర్నూల్ నవంబర్ 26(వుదయం ప్రతినిధి) సమాజాభివృద్దే ధ్యేయంగా రాబోయే రోజులలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సేవలను మరింత విస్తృతం చేస్తామని క్లబ్ ఇంటర్నేషనల్ వి 108 ఏ గవర్నర్ మిడిదొడ్డి రాధాకృష్ణ అన్నారు కర్ణాటకలోని రాయచూరు లో జరిగిన డిస్కాన్ లో ఆయన ప్రమాణ స్వీకారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో వినూత్న పథకాలతో క్లబ్ సేవలను విస్తృతం చేయడంతో పాటు నూతన సభ్యులతో క్లబ్ ను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. అనేక సంవత్సరాలుగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యాభివృద్ధితోపాటు పేదలకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు ఉమ్మడి పాలమూరు జిల్లాలో క్లబ్ అధ్యక్షులుగా పని చేసిన ఆయన నిర్వహించిన సేవా కార్యక్రమాలను గుర్తు చేశారు అనంతరం వైస్ గవర్నర్ గా కల్మిచర్ల రమేష్ కార్యదర్శిగా లగిశెట్టి కోదండరాములు క్యాబినెట్ ట్రెజరర్ గా కండే కృష్ణ రీజియన్ చైర్మన్ లుగా చిగుళ్లపల్లి రమణ కుమార్, పోల చంద్రమౌళి ఆనంద్ రాజన్న వలకొండ చంద్రశేఖర్ ల్ ప్రమాణ స్వీకారం చేశారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

-పారిశుద్ధ కార్మికులకు నిత్యఅవసర సరుకుల పంపిణీ
-మంగళవారం నాడు జిల్లా కేంద్రంలోని



మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో లయన్స్ క్లబ్ అఫ్ నాగర్ కర్నూల్ అధ్యర్యంలో పారిశుద్ధ కార్మికులకు(స్వీపర్లకు )నిత్యావసర సరుకులు పంపిణి చేయడం జరిగింది. ఈ కారక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ ఛైర్పర్సన్ లయన్ తెప్ప శ్రీను మాట్లాడుతూ పారశుద్ధ కార్మికుల కృషి, శ్రమ మరవలేదని అని అన్నారు అంతే గాక ప్రాణాలసహితం ప్రక్కన పెట్టి అంటురోగాలు రాకుండా డ్రైనేజీ వ్యవస్థను సరిచేసి, పట్టణాని శుభ్రంగా ఉండేలా చేస్తున్నారు, లాక్ డౌన్ టైం లో వీరుచేసిన త్యాగాలు వెలకట్టలేనిది అని అందుకనే లయన్స్ క్లబ్ నుంచి వారిని గుర్తుంచి కార్మికులకు నిత్యావసరసరుకులు అందచేస్తున్నాం అని, అంతే గాక ఇకముందు కూడా అనేక సేవ కార్యక్రమాలు చేపడుతమని రీజియన్ ఛైర్పర్సన్ తెప్ప శ్రీను అన్నారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ రాధా , రీజియన్ సెక్రటరీ ప్రేమాకుమార్ రెడ్డి, డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్స్ హకిమ్ విష్ణుప్రసాద్, రాజవర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శంకర్ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కూన గోవర్ధన్



మెట్ పల్లి నవంబర్ 26 (వుదయం విలేఖరి) మెట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియమించబడ్డ కూన గోవర్ధన్ మంగళవారం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుచిత్ర ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ మెట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమకానికి సహకరించిన ముఖ్యమంత్రి సలహాదారు వే మహేందర్రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ అజ్మీర శ్యామ్ నాయక్ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కిసాన్ కాంగ్రెస్ సెల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి మొగిలిపేట వి డి సి చైర్మన్ మహబూబ్ ఖాన్ వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు

# విజయవంతమైన కుటుంబ నియంత్రణ శిబిరం...



కోరుట్ల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలోని జై శెట్టి రాంవెల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన కుటుంబ నియంత్రణ శిబిరం విజయవంతమైందనీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ తెలిపారు ఈ శిబిరంలో డాక్టర్ యాకూబ్ పాషా ఎన్ ఎస్ వి సర్జన్ గా పాల్గొని 36 మంది పిల్లలకు కాకుండా రిసెక్టమి ఆపరేషన్ (ఎన్ ఎస్ వీ కోత కుట్టి లేని) కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయడం జరిగిందని తెలిపారు లబ్ధిదారులు ఎక్కువగా వస్తున్నందున మరిన్ని కుటుంబ నియంత్రణ శిబిరాలు నిర్వహించేలా తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు ఒకరు లేదా ఇద్దరు పిల్లలు కలిగిన తర్వాత వెంటనే వెసెక్టమి ఆపరేషన్ చేయించుకున్నట్లయితే చిన్న కుటుంబం చీకూ చింతలేని కుటుంబంగా మెలగోచ్చని ఆర్థికంగా ఎదగవచ్చని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ కుటుంబ నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్ వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గడప గడపకు బిజెపి జెండా

-సంక్షేమమే మా ఎజెండా కార్యక్రమం



అలంపూర్ నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) గడప గడపకు బిజెపి జెండా సంక్షేమమే మా ఎజెండా కార్యక్రమాన్ని అయిజ నరసింహ నగర్ కాలనీలో భారతీయ జనతాపార్టీ అయిజ పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి సమస్యల అడిగి తెలుసుకొని, పరిష్కార మార్గానికి మా వంతు కృషి చేస్తామని కాలనీ వాసులకు తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా కాలనీలో ప్రధాన సమస్యగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ. మాధవ టాకీస్ నుండి మెయిన్ రోడ్డు వరకు సీసీ రోడ్డును ఏర్పాటు చేయాలని, కాలనీ మధ్యలో ఉన్న ఉప్పల దొడ్డిపేట డొంగు రస్తాలో గల మురికి కాల్వ గుండా, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, కాలనీవాసులు భారతీయ జనతా పార్టీ వారికి విన్నవించుకున్నారు. కాలనీలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారులకు తెలియపరచి తగు చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తామని, కాలనీవాసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడి కొండ భీమసేన్ రావ్, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, రాజు, బుజ్జి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఈ.వి.ఎం. లు ట్యాంపరింగ్ చేయబడవు

-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



నాగర్ కర్నూల్ నవంబర్ 26(వుదయం ప్రతినిధి) ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈ.వి.ఎం.) ట్యాంపరింగ్ చేయబడవని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్, ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికలలో పేపర్ బ్యాలెట్ విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కొట్టి వేసిందని, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి. వరాల్ లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్ను పరిశీలించి, ఈ.వి.ఎం. ట్యాంపరింగ్ పై పిటిషనర్ చేసిన వాదనలను న్యాయస్థానం తిరస్కరించిందని తెలిపారు. “ఎన్నికల్లో గెలిచినప్పుడు ఈవీఎంల ట్యాంపరింగ్ గురించి ఎవరూ అనుమానం వ్యక్తం చేయరు. కానీ ఓటమి జరిగినప్పుడు మాత్రమే ట్యాంపరింగ్ జరిగిందని అనడం సరైన దృష్టికోణం కాదు.” అని ధర్మాసనం వ్యాఖ్యానించిందని, ఎన్నికలలో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈ.వి.ఎం.ల విశ్వసనీయతను ప్రశ్నించే అస్థిరతను ఎత్తి చూపిందని తెలిపారు. ఓటర్లందరూ ఎన్నికల ప్రక్రియను విశ్వసించాలని , భారత ఎన్నికల సంఘం పై నమ్మకం కలిగి, ప్రజాస్వామ్య ప్రాతిపదికగా నిర్వహించే ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు.

# రామాలయంలో ఆదిదంపతుల కళ్యాణం కమనీయం రమణీయం..

-కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణోత్సవం
-భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళ భక్తులు



నాగర్ కర్నూల్ నవంబర్ 26(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో సీతా రామచంద్రస్వామి దేవాలయంలో క్రోదినామ సంవత్సరం కార్తీకమాసం చివరి సోమవారం రోజు రాత్రి కన్నుల పండుగాక ఆదిదంపతులు శివపార్వతుల కల్యాణోత్సవం వేద మంత్రోచరణాల మధ్య వైభవంగా నిర్వహించారు.
రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ మాట్లాడుతూ పరమశివుని కృపా కటాక్షాలు పొందుటకు కార్తిక మాసంలో విశేష దీపారాధన అభిషేకాలు అర్చనలు కళ్యాణోత్సవం చేయడంతో సూక్ష్మమార్గంలో ముక్తి పొందవచ్చునని అన్నారు. వేదమంత్రోచరణల మధ్య కళ్యాణ క్రతువులు కలశపూజ,గణపతిపూజ, పుణ్యాహవాచనం,కంకణ ధార, యజ్ఞోపవీతం,జిలకర బెల్లం, వరపూజ,మాంగళ్యధారణ, తలంబ్రాలు,పుష్పయాగం,వేద ఆశీర్వచనం వేదమూర్తులైన బ్రాహ్మణులచేశాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం పాల్గొన్న భక్తులందరికీ తలంబ్రాలు తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. అనంతరం విభూతి గంధ సమేత జలంతో పరమశివునికి ప్రత్యేక అభిషేకాలు సామూహికంగా భక్తులందరూ చేశారు. రామాలయ అన్న ప్రసాద కమిటీ వారికి అల్పాహారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు కందాడై శ్రీనివాసాచార్యులు,కరుణ శ్రీ,పద్మావతి,శ్రావణ్ కుమార్,అర్థంరవీందర్ మల్లేష్,శ్రీనివాసులు, రమాదేవి,మన్నెపురెడ్డి శారద,నందకిషోర్,గొల్ల రాములు,సూర్య కుమార్,శివ, స్వామి,ఏ.బాల్ సాగర్, రామాలయ విష్ణు సహస్ర పారాయణ కమిటీ సభ్యులు,మహిళా భక్త బృంద సభ్యులు,శ్రీరామయూత్ సభ్యులు,కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శిక్షకుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

బెల్లంపల్లి, నవంబరు26 (వుదయం ప్రతినిధి) బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి, మాదారం టౌన్షిప్ లలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహించనున్న బ్యుటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, డిటిపి , స్పోకెన్ ఇంగ్లీష్, యోగా కోర్సులు నేర్పించేందుకు శిక్షకుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అధికార ప్రతినిధి రెడ్డిమల్ల తిరుపతి మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు. ఆసక్తి గల వారు తేదీ 02.12.2024 సోమవారం సాయంత్రం 5 గంటల లోపు గోలేటి లోని జీఎం కార్యాలయం పర్సనల్ డిపార్ట్మెంట్ లో సేవా సమితి కో ఆర్డినేటర్ కు దరఖాస్తులు అందజేయాలని ఆయన కోరారు. వివరాలకు సెల్ నం 9951214116. సంప్రదించాలని అన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన

-అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు

అలంపూర్ నవంబర్ 26 (వుదయం ప్రతినిధి)
గద్వాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరగబోయే దీక్ష దివస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు కలిసి వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.